2.671

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి

సంపుటము 11 | రాజమహేంద్రవరము 1-6-1988 (16-7-1988) | సంచికలు 16, 17

— ఈ సంచికలో —

రాబోవు సంచికలో :– చిన్మయబ్రహ్మకవి దర్పణం, మన సంస్కృతి-మన జాతి, కూచిమంచి తిమ్మకవి కావ్యము లం ధ్వముల మార్పులు, జనమంచివారి ఉత్తరరామ చరితము మొదలైనవి ఉంటాయి.

1, 16 తేదీలలో ప్రచురింపబడును.

చందా : సంవత్సరమునకు రు. 12.00.
అర్ధసంవత్సరమునకు రు. 6.50.

విడిప్రతి 60

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి

Retired Telugu Lecturer, V. T. J. College, Rajahmundry.

ఎ మెమొరాండం ఆన్ మోడరన్ తెలుగు

(A Memorandam on Modern Telugu)

—శ్రీమతి వి. జానకి, ఎం. ఏ.,

క్రీ॥శ॥ 1910 నుండి ప్రారంభం అయిన వ్యావహారిక భాషోద్యమం గిడుగు రామమూర్తిగారి సారథ్యంలో విజయం సాధించింది. వ్యవహార భాష అప్పటి వరకూ గ్రంథస్థం కాలేదని కాదు. నన్నయ నుండి చిన్నయ వరకూ అంతర్గతంగా మందయానంతో భాషామతల్లి తన రూపు మార్చుకుంటూనే వచ్చింది. అయితే 20వ శతాబ్దపు తొలిరోజుల్లో రాజకీయ సాంఘిక ఆర్థిక పరిస్థితులు రచనాభాషగా వ్యవహార భాష ఉండవలసిన అవసరాన్ని ఏర్పరచినాయి. సాహిత్యప్రయోజనం కూడా భిన్నకాలాల్లో భిన్నవిధంగా మారడంకూడా దీనికి కారణం అనవచ్చు. ఈ ఉద్యమంలో (బ్రిటిషు) ఆంగ్లేయ ఉద్యోగులుకూడా పరోక్షంగా పాత్ర వహించడం విశేషం.

గిడుగు రామమూర్తిగారు 'ఎ మెమొరాండం ఆన్ మోడర్న్ తెలుగు' అన్న గ్రంథం క్రీ॥ శ॥ 1918 లో అచ్చువేసి ప్రకటించారు. మదరాసు గార్డియన్ ప్రెస్, మౌంట్ రోడ్ వారు అచ్చువేశారు. ఈ మెమొరాండంను 1912 లోనే రాసినట్టుగా రామమూర్తిగారు అందులోనే పేర్కొన్నారు. తెలుగు పండితుల సమావేశం, చర్చలు మద్రాసులో జరిగాయని ఆంధ్ర సారస్వత పరిషత్తు దీనిని నిర్వహించిందని ఈ సమావేశానంతరం తాను గ్రంథాన్ని వ్రాసినట్టు చెప్పుకున్నారు. ఆధునిక భాషాగౌరవాన్ని పెంపొందించడం, చదువుకున్న వారి వ్యవహారభాష– అటువంటి వ్యవహారభాషను రచనలో ఉపయోగించవలసిన ఆవశ్యకత– వ్యవహారభాషోద్యమానికి విరుద్ధంగా సారస్వతపరిషత్తు వారి వాదనలను ఖండించడమే ఈ గ్రంథ రచనా ముఖ్యోద్దేశమని వారు పేర్కొన్నారు.

ఈ గ్రంథం వ్యావహారిక భాషోద్యమ చరిత్రలో ప్రముఖమైనది. తెలుగుభాషను శాస్త్రీయదృక్పథంతో పరిశీలించిన విధానం ఇందులో కనిపిస్తుంది. నేడు భాషాశాస్త్రజ్ఞులు వ్రాసిన ఎన్నో గ్రంథాలకు వీరి పరిశీలనే మూలకందం అంటే అందులో అతిశయోక్తి లేదు.

రామమూర్తిగారి మెమొరాండంలో 1. మనదేశంలో విద్యావిధానం 2. మాతృభాష 3. సంస్కృతం–తెలుగు 4. సాహిత్య గ్రంథాలు 5. భాష–ప్రజాదృష్టి 6. మాండలికాలు–అర్థసులభత 7. జాతీయ సాహిత్యం–భాష 8. ఏకలింగం–భాష 9. కుటుంబ భాష 10. పండితులు–వ్యావహారికం 11. సమరసధోరణి అన్న అంశాలను చర్చించారు. దీనితోపాటు భాషాశాస్త్రానికి సంబంధించిన అంశాలను కూర్చి అనుబంధంగా రచించారు.

ఈ మెమొరాండం ప్రధానంగా బడిపిల్లల బోధనాభాషపై ఆధారపడినది. అంతకుముందే బడిలోని ఉపాధ్యాయులు తాము ఒక భాషలో పాఠాన్ని బోధిస్తూ పిల్లలను మాత్రం గ్రాంథిక భాషలో సమాధానాలు రాయమనడం అన్నది వీరి దృష్టికి వచ్చింది. సులభంగా అర్థం కావడానికి ఉపాధ్యాయులు వ్యావహారిక భాషను వాడితే సులభంగా అర్థం అయిందాన్ని తిరిగి చెప్పడానికి విద్యార్థులు ఎందుకు వ్యావహారికాన్ని వాడకూడదు అన్నది వీరి ప్రశ్న. ఈ విషయమై వ

మత్తా వీరు పాశ్చాత్య ప్రణాళికను, విద్యావిధానాన్ని గూర్చి విమర్శించారు

మన దేశంలో అప్పటి విద్యావిధానంలో ముఖ్యమైన లోపం ఏమిటంటే బట్టీలు పట్టడం, పాఠశాలలు కళాశాలలు విద్యార్థుల మేధస్సుకు చాలా తక్కువగాను వారి జ్ఞాపకశక్తికి ఎక్కువగాను పనిని ఇవ్వడంచేత యాంత్రిక పునరుచ్చరణ పటిష్టమైన విద్యాభ్యాస స్థానాన్ని ఆక్రమించింది. ఇంగ్లీషు విద్యావిధానం వలె కాకుండా వ్యావహారిక పదాల ప్రయోగం నిర్లక్ష్యం చేయబడడంచేత 1854 డిస్పాచ్‌లో పేర్కొన్నట్టుగా- పాశ్చాత్యులను గూర్చిన జ్ఞానాన్ని ప్రజలకు అందజేయడానికి ఒక సాధనంగా భాష పనికివస్తుందన్నది నిజానికి సత్యదూరంఅయింది. అని పేర్కొంటూ పాఠశాలలలో విద్యాభ్యాసం విద్యార్థులను పరశోన్ముఖులనుగా చేయడం మాని బట్టీలు పట్టే రామచిలుకలనిగా తయారుచేస్తున్నదని ఇదిఆరోగ్యవంతం కాదని భావించినారు. భాష ఎప్పుడైతే వ్యవహార దూరం అయిందో బడిపిల్లలకు అది పరభాషలా కష్టసాధ్యం అయిపోవడం దురదృష్టకరం అని రామమూర్తిగారు భావించారు.

2. ఈ దురాచారానికి ప్రధాన కారణం అసలైన వ్యావహారిక భాష- తెలుగు ప్రజల మాతృభాష - చాలాకాలం నుండి నిర్లక్ష్యానికి గురికావడమే అని వీరి అభిప్రాయం. చాలామంది తెలుగు పండితులు సంస్కృతభాషను చెప్పుకుని శాస్త్రిలను చదివిఉండి తెలుగులో ఒక పద్యాన్ని కూడా అర్థంచేసుకోలేకపోతున్నారు. పండితుల పరిస్థితే ఇట్లుంటే పిల్లల సంగతి చెప్పనక్కరలేదు. పిల్లలు చదివే పుస్తకాలు వారి అసలైన మాతృభాషలో ఉండాలి. ప్రజలు తాము మాట్లాడే భాషలో రాయను చదవను నేర్పడంకంటే సంఘసంస్కర్తకి కావలసిందేమీ ఉండదు.

3. తెలుగులో శాస్త్రగ్రంథాలేవీ అప్పట్లో లేకపోవడంచేత తెలుగు అభ్యసించవలసినంత అర్హత కలదిగా పండితులు పరిగణించలేదు. పురాణానువాదాలు మాత్రం కొద్ది గొప్పవిలువ కలిగి ఉండేవి- అవికూడా మూడొంతులు సంస్కృతపదజాలంతో నిండిఉండడంచేత తెలుగు స్వతంత్ర గ్రంథాల కోవకి రావు. తెలుగుపండితుడనిపించుకోవడానికి సంస్కృతానువాదాలు - వ్యాస రచన మొదలగువానికి ప్రాధాన్యమివ్వబడింది. మతపరమైన సాధనలకోసం రామాయణం చదవదలిస్తే సంస్కృత మూలగ్రంథాన్నే చదువుతాడుగాని అనువాదగ్రంథాన్ని ముట్టుకోడు. తెలుగుసేతలోని సంస్కృతపదజాలంకన్న సంస్కృత మూలగ్రంథంలోని సంస్కృతం సులభంగా అర్థమయ్యేది అంటే అనువాదగ్రంథంలో భాష సంస్కృతమే అయినా కృతకము కావడమే ప్రధానకారణమని చెప్పవచ్చు.

4. తెలుగు మాతృభాషగా ఉన్న విద్యార్థులు చదివే పుస్తకాలు సరళసులభంగా ఉండాలని సామాజికదృష్టితో రామమూర్తిగారు ఆలోచించారు. విషయం కొత్తదైనా భాష పిల్లలకు కొత్త కాకూడదు. ప్రజలు తాము మాటలాడే భాషలో రాయను చదవను నేర్చుకోవడం సులభం. సామాన్యజనులకు ఉద్దేశించిన పాఠ్యపుస్తకాలు సరళంగాను, సాహిత్యాన్ని ఉద్దేశించిన పాఠ్యపుస్తకాలు సాహిత్యభాషలోను ఉండాలి. మొదటిది తప్పనిసరి. రెండవది ఇష్టానిష్టాలతో కూడినది. కేవలం తెలుగు చదివేవాళ్ళకి ఇదివరకులాగే యథాతథంగా భాషాభాగాలన్నీ నేర్పినా- సైన్సు, హిస్టరీ, సివిక్స్ వాళ్ళకి వ్యావహారిక భాషలో చెప్పవచ్చును. ఇలాంటి వారికి వ్యాసాల రచనకూడా ఈ సరళ భాషలోనే ఉండాలి అని సామాన్య విజ్ఞానం సంపాదించవలసిన స్థాయిలో కృత్రిమభాషను బలవంతం చేయొద్దని రామమూర్తిగారు మనవి చేసినారు.

సామాన్య ప్రజల నిత్యవ్యవహారంలోని భాషను పాఠ్యాంశాల్లో నిషేధించడంచేత ప్రజలను జ్ఞానవంతులను చేసే అతి ముఖ్యమైన సాధనమైన భాష ఎందుకూ పనికిరాకుండా పోతున్నది. ప్రజలందరూ చదవనూ రాయనూ నేర్చుకోవడం అత్యవసరమైన పరిస్థితిలో, సాంఘిక పరిస్థితులు సమస్యలు రోజురోజుకి పెరిగిపోతున్న తరుణంలో ముఠాతగాదాలు లేకుండా ప్రజాదృష్టితో ఆలోచించాల్సి ఉంది. ప్రజలను విజ్ఞానవంతులను చేయడానికి అనువుగా వారికిగల అడ్డంకులను తొలగించాల్సిన బాధ్యత విద్యాధికారులపైన ఉంది.

6. తెలుగు మాతృభాషగా ఉన్న వారికి విభిన్నమాండలికాలలో ఉన్న వ్యవహారం అర్థం అవుతుంది. విద్యాశూన్యులుకూడా మాండలికాలను స్వచ్ఛంగా మాట్లాడగలుగుతున్నారు. కాని గ్రాంథికం వారికి గ్రీకు, లాటిన్ లా అర్థంకాదు. మాండలిక భేదాల్ని కొద్ది గొప్ప మార్పులలో శీఘ్రంగా గుర్తించగలుగుతున్నారు. తెలుగు-పాఠ్యపుస్తకాలు సరళమైన మాండలిక వ్యవహారాలతో ఉండాలని అలా ఉంటే విద్యార్థులు సహజమైన ధోరణిలో విద్య నభ్యసిస్తారని రామమూర్తిగారి భావం.

7. సాహిత్యం అన్నది [illegible] అయినా అది జాతి సాంస్కృ[illegible] మిస్తాయి. జాతీయసాహిత్యం ఆ దేశ ప్రజల ఉనికిని తెలియజేస్తుంది- కాబట్టి

అది ఎంత సహజంగా ఉంటే అంత చక్కగా ప్రతిఫలిస్తుందని. ఈ చిన్న విషయాన్ని పండితులు గ్రహించక జాతిని ప్రతిబింబించే సాహిత్యాన్ని కృత్రిమ భాషాపదాలతో నింపివేస్తున్నారని భావించారు గిడుగువారు.

8. చాలామంది వీరేశలింగం అనుయాయులు పంతులుగారు భాషను వ్యాకరణ సమ్మతంగానే సరళం చేశారని, కాబట్టి గ్రాంథిక భాషనే అందరికీ అర్థం అయేటట్టు మలచవచ్చునని వ్యావహారికం అక్కరలేదని భావిస్తారుగాని అంతకు ముందరి లేక తక్కిన పండితులతో పోల్చి చూస్తే వీరేశలింగంగారు భాషాప్రయోగ విధానాన్ని కొంతమార్చిన మాట నిజమే కాని ప్రాచీన సాహిత్య ప్రభావం - భాషా ప్రభావం అతని నుండి శాశ్వతంగా దూరం కాలేకపోయింది. వీరు తెలుగును సరళము చేసినా కృత్రిమత్వాన్ని తగ్గించినా సులభముగా అర్థమయ్యేటట్టు చేసినా ఇతని తెలుగు కృత్రిమ తెలుగుభాషలోని వ్యాకరణాన్ని వాక్య రచనా విధానాన్ని దూరం చేసుకోలేక [illegible]ది. సంప్రదాయ పండితుల రచనల మార్పును సూచించినా ఇతని శైలి ఆకాలమునాటి బడిపంతుళ్ళ అవసరాన్ని తీర్చలేక పోయింది.

9. పిల్లల భాష కుటుంబ వ్యవహారంతో ప్రారంభమవుతుంది. పుట్టినప్పటి నుండి ఆయా పదాల ఉచ్చారణ - వాడకం లాంటివి అతిసునాయాసంగా చక్కగా నేర్చుకోవడం జరుగుతుంది. అటువంటి కుటుంబభాషలో చెప్పిన విషయాలు రెండవసారి చెప్పకుండానే అర్థం అవుతాయి. పండితులు కూడా ఇటువంటి కుటుంబభాషలో విద్య నేర్పడానికి వీరేశలింగము మార్చిన భాష సహకరించలేదు.

సంప్రదాయ పండితులు వ్యవహార భాషను తమ రచనల్లో ఉపయోగింపదలచిన వారిని అభ్యంతర పెట్టారు. గమ్మత్తేమిటంటే అటువంటి పదాలను పండితులు కూడా తమ తమ భావవ్యక్తీకరణకు ఉపయోగించేవారే. ఎతగా అర్థము కాకపోతే అంతగొప్ప గ్రంథము అన్న ఒక అపోహ ఆరోజుల్లో ఉండేది. ఏమీ రానివాడు కూడా ఇటువంటివి చదివి జేజేలు కొట్టించుకుంటున్నాడు. యూనివర్సిటీ పట్టభద్రులు పాశ్చాత్యశాస్త్ర గ్రంథాలను అనువదించదలచినప్పుడు పండితులు జటిలమైన సంస్కృత పదాలను చూపించి భాషను మరింత క్లిష్టముగా చేసినారు. ఇంగ్లీషులోనుండి ఒక అనువాద గ్రంథాన్ని కూడా దగ్గర పెట్టుకోవాల్సిన పరిస్థితి ఆ రోజుల్లో ఉండేది. గమ్మత్తేమిటంటే అనువాద గ్రంథముకన్న మూలగ్రంథమే తేలికగా అర్థము అయ్యేదని చాలామంది అభిప్రాయము. పండితులకు విద్యార్థులకు అనకట్ట వంటివైన శాస్త్రగ్రంథాలు సరళముగా ఉన్నట్టయితే తక్కిన జాతుల వలెనే ఉపాధ్యాయులూ తమ వృత్తికి న్యాయము చేకూర్చ గలుగుతారు. ఇగి- ఇటు ఆధునిక రచయితలకు ప్రాచీన పండితులకు కూడా హానిచేయని సమరస ధోరణిగా గిడుగు వారు భావించారు. పండితులు తమ యిష్టానికి కావ్యరచన చేయవచ్చు. ముఖ్యమైన మార్పు ఏమిటంటే ఆధునిక ఉపాధ్యాయులూ విద్యార్థులూ భాషాసంబంధమైన అవస్థ నుండి విముక్తి పొందటమే. సర్ ఫిలిప్స్ మాగ్నస్ ఇంగ్లండులోని అధికారులకు విన్నవించుకొన్నట్టు పిల్లల అసలైన మాతృభాషలోనే వారి విద్యాబోధన జరగాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

మొత్తముమీద రామమూర్తిగారు బడిపిల్లల పాఠ్యగ్రంథాలను మూలము చేసుకొని వ్యవహారభాషే పిల్లల విద్యాబోధనకు ఉత్తమ సాధనముగా భావించారు. భాషలో పండితులవల్ల కృత్రిమత్వము ఎక్కువయిందన్నారు. స్త్రీవర్ణనలతో కూడిన పాఠ్యభాగాలు విద్యార్థుల ప్రణాళికలో అక్కరలేదన్నారు. విషయగ్రహణానికి భాష అడ్డుకాకూడదని, వ్యవహారభాషలో గ్రంథరచన, బోధన ఉంటే అటు పిల్లలే కాక ఉపాధ్యాయులు కూడ కొన్ని అవస్థలనుండి దూరము కావచ్చుని అభిప్రాయ పడినారు. ఈవిధముగా విద్యావిధానాన్ని మార్చమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు. సాంఘిక దృష్టి విద్యాప్రమాణము అన్న అంశాలపై వీరు ఎక్కువమంది విద్యావంతులు కావాలంటే సరళమైన భాష తప్ప వేరే గత్యంతరము లేదని నొక్కి వక్కాణించారు.

...(o)...

మృచ్ఛకటికంలో హాస్యం

—శ్రీ చప్పా సూర్యనారాయణ, ఎం. ఏ.,

సంస్కృత సాహిత్యములో వేళ్ళ మీద లెక్కించదగిన మహాకవుల్లో శూద్రకుడు ఒకడు. సంస్కృత రూపకాల్లోకే ఒక విశిష్టమైన కావ్యము మృచ్ఛకటికమ్ అసలు పేరే చిత్రముగా ఉంటే, ఇక నాటకము సంగతి [illegible]ప్పాలా! ఇందులో శృంగారము ప్రధాన రసము. అయితే ఇక అడుగడుగునా ప్రేక్షకుల [illegible]ల్లో ఆనందపు లాస్యము చేయించే హాస్యము దాని ప్రధానాంగము. ఈ ప్రకరణములో నాయికా నాయకులు వసంతసేన, చారుదత్తుడు, [illegible]ణోపేతులు. ప్రతి నాయ[illegible]సర్వవికారాలప్రోవు. వికారాలతో నిండిన ప్రాకృతభాషమాట్లాడ్డం వల్ల అతడి కా పేరొచ్చింది. అతడి మాటలూ చేష్టలూ కూడా హాస్యజనకాలే. ఈ కావ్యములో శూద్రకుని హాస్యరసస్ఫూర్తిని స్థాలీపులాక న్యాయముగా పరామర్శించడమే ప్రస్తుత వ్యాసోద్దేశము.

హాసం అంటే నవ్వు, హాసాన్ని కల్గించేది హాస్యం. ప్రాజ్ఞుణ్ణి, సంస్కారవంతుణ్ణి సంతోషపెట్టగలిగే హాస్యమే ఉత్తమ హాస్యము అనిపించుకొంటుంది. నవ్వు మానవుడికి ఒక వరము. సర్వచరాచర సృష్టిలో నవ్వగలిగేది ఒక్క మానవుడే. నవ్వు ఆరోగ్యహేతువు, మానసిక వికాసం కలిగించే శక్తి ఉంది హాస్యములో. ప్రపంచములో హాస్యప్రియత్వముఉన్న ప్రజల్లో ముఖ్యంగా పేర్కొదగ్గవారు ఫ్రెంచివారు, ఆంగ్లేయులు, అమెరికన్లూ. వాళ్ళ సాహిత్యంలో హాస్యానికి సముచిత స్థానం ఉంది (హా. తోరణం).

మన ప్రాచ్యకవులు 'సగం చచ్చి సంగీతము, అంతా చచ్చి హాస్యం' అనుకున్నారో, లేక 'నవ్వు నాలుగు విధాల చేటు' అనుకున్నారో గాని నవరసాల్లో మిగతారసాల కిచ్చిన ప్రాముఖ్యము హాస్యానికి ఇవ్వలేదు. సంస్కృతంలో హాస్యానికి వచ్చిన కరువు ప్రభావము మిగతా భారతీయ భాషలపై పడింది, అందుకే మనకి ఆరోగ్యకరమైన హాస్యం కరువయింది. ఆలోటు తీర్చిన ఘనత ముఖ్యంగా శూద్రకుడిదే అని చెప్పాలి. ధనంజయుడు హాస్యములోని రకాలను గురించి—

'స్మిత మిహ వికసిత నయనం
కించి ల్లక్ష్య ద్విజం తు హసితం
స్యాత్ మధుర స్వరం విహసితం
సశిరః కంప మిద ముపహసితం
అపహసితం సాస్రాక్షం
విక్షిప్తాంగం భవ త్యతిహసితం'

అని నవ్వుని ఆరు రకాలుగా విభజించి అందులో స్మితం, హసితం మాత్రమే ఉత్తమాలనీ, మిగతావి ఉత్తరోత్తరం పరిహరణీయాలనీ సూచించాడు.

హాస్యం ఎలా ఉండాలంటే లలితంగానూ సున్నితంగానూ చమత్కారయుతంగానూ ఉండాలే కాని, మొరటుగా, సభ్యతా రహితంగా ఉండ కూడదు. ఒక మాటలో చెప్పాలంటే "లలితమైన హాస్యం ప్రియురాలి దంతక్షతంలాంటిది" అంటాడు ఓ మహానుభావుడు. అలాంటి ఆమోదకరమైన హాస్యాన్ని అందించాడు శూద్రకుడు. మృచ్ఛకటికములో హాస్యం ప్రధానముగా శకారుడు, శర్విలకుడు, మైత్రేయుడు, వీరక చందనకులు' జూదరులు—వీరిని ఆశ్రయించి ఉంది.

ఆముఖంలో నటీ, సూత్రధారుల పరిహాసం ఇందులో హాస్యానికి ఆరంభం—

సూత్ర :— ఆర్యే అస్తి కిమ ప్యస్మాకం గేహే ప్రాతరాశ్యం న వేతి? ఆర్యా మనింట్లో తింటానికి ఏమైనా ఉందా, లేదా?

నటి — ఆర్య సర్వమస్తి. ఆర్యపుత్ర అన్నీ ఉన్నాయి.

సూత్ర:— కిం కిమస్తి? ఏమేం ఉన్నాయి?

నటి — తద్యథా గుడౌదనం,] ఘృతం, దధితండులాః ఆర్యేణా తవ్యం రసాయనం సర్వమస్తీతి ఏవం తవ దేవా ఆశాసన్తు. పరమాన్నం నెయ్యి పెరుగు అన్నం ఇంకా మీరు తీసుకో దగిన రసాయనాలు మీకు దేవతలు సమకూర్చగలరు.

సూత్ర:— కి మస్మాకం గేహే సర్వమస్తి! అథవా పరిహససి? నిజంగా అన్నీ మనింట్లో ఉన్నాయా, లేక పరిహాసమా?

నటి:— ఆర్యా! అస్త్యాపణే. ఆర్యపుత్రా! ఉంది అంగడిలో.

అంతే సంభాషణ అంగడిచేరే సరికి హాస్యం మొలకెత్తింది. నిజానికి అవన్నీ ఇంట్లోనే ఉంటాయి. పరిహాసమాడింది భర్తతో. పరలోకములో అందమైన భర్త కోసము నటి చేసే వ్రతం విషయంలో నటీ సూత్రధారుల సంభాషణా, సూత్రధారుడు మైత్రేయుని నిమంత్రణ భోజనానికి పిలిచే సందర్భములో వాళ్ళిద్దరి మాటలు హాస్యరసస్ఫోరకాలు. ఈ ఘట్టంవల్ల ఈ రూపకంలో హాస్యం మెండని కవి సూచించినట్టైంది.

ఈ రూపకములో శకారుడు ప్రతినాయకుడయినప్పటికీ ఆ పాత్ర హాస్యాన్ని రసభరితంగా చిత్రించడం విశేషం. తాను రాజుగారి బావమరిది అని చెప్పుకోడంలో అతడికి ఎంతో తృప్తి. దుర్మార్గులైన రాజబంధువుల ప్రవృత్తి ఎలా ఉంటుందో శకారుని వ్యవహారం చూస్తే తెలుస్తుంది. మాట్లాడేటప్పుడు అనేక సమానార్థకాల్ని, పునరుక్తుల్ని చెప్తాడు. అతని మాటల్లో అసంబద్ధమైన పురాణ ప్రతీకలు ఎక్కువగా కనిపిస్తాయి.

వసంతసేనను వెంటబడి తరుముతూ_

(1.21) .. మమ వశమను యాతా రావణస్యేవ కున్తీ. రావణుడికి కుంతిలా నీవు నాకు దొరికావులే అంటాడు. రావణుడు ఎత్తుకుపోయింది సీతనైతే కుంతి అంటాడు శకారుడు. ఇలాంటి పురాణ విరుద్ధ ప్రతీకలెన్నో ఉంటాయి శకారుని పురాణ పాండిత్యంలో.

ఝణ ఝణమితి బహుభూషణ శబ్దమిశ్రం
కిం ద్రౌపదీవ పలాయసే రామభీతా
ఏష హరామి సహసేతి యథా హనుమా
న్విశ్వావసోర్భగినీమివ తాం
సుభద్రామ్ (1.25)

రాము భయంవల్ల ద్రౌపదిలా ఘల్లుఘల్లని నగలు మ్రోగేట్టు పరుగెడుతున్నావు. గాని, విశ్వావసు చెల్లెలైన సుభద్రని హనుమంతుని వోలె ఇలా త్వరగా నిన్ను నేను ఎత్తుకుపోగల్ను అంటాను. దుశ్శాసనుడు అనటానికి రాముడని, అర్జునుడు స్థానంలో హనుమంతుడని కృష్ణ భగినికి విశ్వావసుభగిని అని అంటాడు శకారుడు.

కిం భీమసేనో జమదగ్ని పుత్రః
కుంతీసుతో వా దశకంధరో వా
ఏషోఽహం గృహీత్వా కేశ హస్తే
దుశ్శాసనస్యానుకృతిం కరోమి 1.29

నేను దుశ్శాసనుడి లాగా నీ జుత్తుపట్టుకొని ఈడుస్తాను, నిన్నుపుడు జమదగ్ని కొడుకైన భీమసేనుడు రక్షిస్తాడో, కుంతి కొడుకైన రావణుడు కాపాడతాడో! ఈ పద్యంలో పాండవ భీమసేనుణ్ణి జమదగ్ని పుత్రుడు అనడం, రావణుణ్ణి కుంతి సుతుడు అనడం శకారుని తప్పుడుకూతలు.

వసంతసేనని హతమార్చనుద్యమించి, ఆ దరిద్ర చారుదత్తుడు నిన్ను రక్షించగలడా? అంటాడు శకారుడు. ఈ స్థితిలో నన్ను చూస్తే తప్పక రక్షిస్తాడు అంటుంది వసంతసేన. అపుడు_

కిం స శక్రో వాలిపుత్రో మహేన్ద్రో
రమ్భాపుత్రః కాలనేమిః సుబన్ధుః
రుద్రో రాజా ద్రోణపుత్రో జటాయు
శ్చాణక్యో వా ధున్ధుమారస్త్రిశఙ్కుః
8.34

వాడేమైనా శక్రుడా? వాలికొడుకైన ఇంద్రుడా? రంభకొడుకైన కాలనేమా? సుబంధుడా? రుద్రుడా? ద్రోణరాజపుత్రుడైన జటాయువా? చాణక్యుడా? ధుంధుమారుడా? త్రిశంకువా నిన్ను కాపాడానికి అంటాను. ఇవన్నీ శకారుని అసమ రూప పురాణ ప్రతీకలు.

చాణక్యేన యథా సీతా
మారితా భారతే యుగే
ఏవం త్వాం మోటయిష్యామి
జటాయురివ ద్రౌపదీమ్. 8.35

భారత యుగంలో చాణక్యుని చేత సీత జటాయువు చేత ద్రౌపది ఎలా చంపబడ్డారో అలా నిన్ను నేను చంపేస్తాను. ఈ విధంగా పూర్వగాథల్ని తారుమారు చేసేస్తాడు శకారుడు. శకారుని నోట వచ్చే ఇలాంటి బడాయి మాటలే మనకి హాస్య హేతువులు. ఇలాంటి సన్నివేశాలు కోకొల్లలు.

శకారుని నోట ఏకార్థ పదాలు పునరుక్తమై హాస్యకలిత మౌతుంటాయి. వసంతసేన అనుకొని రదనిక జుత్తుపట్టుకొని_

ఏషాసి వాసు శశికా గృహీతా,
కేశేషు వాలేషు శిరోరుహేషు
అక్రోశ, విక్రోశ అసాధ చండం
శంభుం శివం, శంకరమీశ్వరం వా. 1.41

ఈ శ్లోకంలో కేశేషు, వాలేషు, శిరోరుహేషు అనేవి జుత్తుకి, అక్రోశ, విక్రోశ, అహా, అనేవి అరవడానికి, శివం, శంభుం శంకరం, ఈశ్వరం అనేవి ఈశ్వరుడికి శకారుని పునరుక్తులు.

మరోచోటు :_ 'మమ మదన మనఙ్గం మన్మథం వర్ధయన్తి' మన్మథుడికి,

ఇంకోచోటు :- శూరో, విక్రాన్తో, పాండవః శ్వేతకేతుః, అని మొదటి రెండూ పరాక్రమానికి మిగతా రెండూ అర్జునుడికీ పునరుక్తం.

ఇంకా శకారుని అజ్ఞానానికి నిదర్శనాలెన్నో ఉన్నాయి. తానేదో చాలా గొప్పవాడని శకారుని భ్రమ. 'అహం వరపురుషః మనుష్యో వాసుదేవః కామయితవ్యః' నేను వరపురుషుణ్ణి వాసుదేవుణ్ణి నీచే కామించదగినవాణ్ణి అని చెప్పుకుంటాడు. ఇది అతని అత్యుక్తి. ఆ మాటకి వసన్తసేన—

వసం. శాన్తం శాన్తం అపేహి అనార్యం మన్త్రయసి. అనాగరికంగా మాట్లాడక నోర్మూసుకో.

శకా : ఏహి శ్రాన్తోఽసి క్లాన్తోఽసి ఇతి. అలిసిపోయావు, వాడిపోయావు అని వసంతసేన శాన్తం, శాన్తం అన్నదాన్ని శ్రాన్తం, క్లాన్తం అని అర్థం చేసుకొని పొంగిపోతాడు. ఇక్కడ వింటని పాఠం కూడా గ్రహిస్తే మరోచోట క్లావ్యాన్ని నిండగా భావిస్తాం—

అష్టమాంకంలో శార్దభీతుడుతో శకారుని మాటలు -

భిక్షుః — స్వాగతం ప్రసీదతూపాసకః. ఉపాసకా! స్వాగతం అనుగ్రహించు.

శకారః — భావ పశ్య పశ్య ఆక్రోశతి మామ్- బావా! చూడు చూడు నన్ను తిడుతున్నాడు.

విటః — కిం బ్రవీతి. ఏమని

శకారః :- ఉపసకా ఇతి మాం భణతి కిమహం నాపితః - ఉపాసకా అని, నేను మంగలివా ఏం.

విటః .- బుద్ధోపాసకా ఇతి భవన్తం స్తౌతి. బుద్ధోపాసకా అని నిన్ను స్తుతించాడు.

భిక్షుః :- త్వం ధన్యః త్వం పుణ్యః - నీవు ధన్యుడవు పుణ్యుడవు.

శకారః - కిమహం చార్వాకః, కోష్ఠకః కుంభకారో వా. ఈ విధంగా శకారుని పదార్థజ్ఞాన లోపంవల్ల కూడా హాస్యానికి అవకాశం కల్గింది.

అంధకారంలో భూషణశబ్దం ముక్కుతో చూడగలడు, మాల్యగంధం వినగలడు శకారుడు. ప్రథమాంకంలో వసంతసేనని తరుముతూ వచ్చినప్పుడు ఆ మసి చీకటిలో కళ్ళని తప్పించుకొన్నప్పుడు ఆనవాళ్ళు ఏమైనా గుర్తిస్తావా అని విటుడు శకారుడిని అడుగుతాడు ఏమిటని అంటాడు శకారుడు.

విటః:- భూషణశబ్దం సౌరభ్యానువిద్ధం మాల్యగంధం వా. నగలసవ్వడి, పూమాల పరిమళం.

శకారః - శృణోమి మాల్యగంధం, అంధకార పూరితయా పునర్నాసికయా సువ్యక్తం పశ్యామి భూషణశబ్దమ్. పూమాల వాసన వింటున్నాను, కాని ముక్కులో చీకటి కమ్మినందువల్ల నగల శబ్దం మాత్రం స్పష్టంగా కనబడ్డంలేదు. ఎంత లోకవిరుద్ధభాషణమో శకారునిది.

స్వతహాగా శకారుడు పరమ భీరువు. శకారుడిచే తరుమబడుతున్న వసంతసేన పల్లవక, పల్లవక, పరభృతికే, పరభృతికే అని తన పరిజనంకోసం పిలిస్తే, భయంతో బావ బావ మనుష్యులు, మనుష్యులు అంటాడు శకారుడు. పరిజనం కోసం పిలుస్తోంది లే అని విటుడు అంటే, నిజమా? అవును, అయితే- 'స్త్రీణాం శతం మారయామి, శూరోఽహమ్' ఎంత హాస్యాస్పదంగా ఉన్నాయి శకారుని మాటలు. స్త్రీలనైతే వందమందినైనా చంపగల వీరుడట శకారుడు.

వసంతసేనను చంపి ఆ నేరం చారుదత్తునిపై పెట్టి, న్యాయస్థానంలో అభియోగం తెచ్చినపుడు, అందు శకారుని ప్రవర్తన హాస్యయుక్తమైనప్పటికీ ఏవగింపు కల్గిస్తుంది. చివరికి పాలకరాజుని చంపి ఆర్యకుడు రాజైన తర్వాత శర్విలకుని ఆజ్ఞానుసారం రాజభటులు శకారుని బంధించి తెస్తే

ఏవం దూరమతిక్రాన్త
ఉద్దామ ఇవ గర్దభః
ఆనీతః ఖల్వహం బద్ధ
దుక్కరోఽన్య ఇవకుక్కురః. 1052

కట్టు తెంచుకొన్న గాడిదలా చాలా దూరం పరుగెత్తాను కాని కుక్కలాగా కట్టి తెచ్చారు అంటాడు. నీచోపమానం వల్ల ఇక్కడ హాస్యం చోటు చేసుకొంది.

వసంతసేన చారుదత్తుని మెడలోని వధ్యమాలని తీసి శకారుని మెడలో వేస్తుంది. అపుడు శకారుడు—

'గర్భదాసీపుత్రి, ప్రసీద, ప్రసీద, నపునర్మారయిష్యామి తత్పరిత్రాయస్వ' గర్భదాసీకూతురా అనుగ్రహించు అనుగ్రహించు మరి నిన్ను చంపను నన్ను రక్షించు అంటాడు. శకారుని ప్రతిమాటా హాస్యమై పోయింది ఈ రూపకంలో. ఇలాంటిపాత్ర సాహిత్యంలోనూ, మనుష్యలోకంలోనూ అరుదు.

ద్వితీయాంకంలో జూదరుల కలహం ఒక విందు. 'జూదమంటే పురుషునికి సింహాసనంలేని రాజ్యం కదా'- ఒక జూదరి. ఆ ఘట్టమంతా హాస్యరసపూరితమే. మూడోది విదూషక హాస్యం.

చేట .- ఆర్యమైత్రేయ బ్రాహ్మణః ఖలుత్వమ్. ఆర్యమైత్రేయ నీవు బ్రాహ్మణుడవే కదా!

విదూ - యథా సర్వనాగానాం మధ్యే డుండుభః యథా సర్వబ్రాహ్మణానాం మధ్యేఽహం బ్రాహ్మణః. అవును పాముల్లో దుండుపాము లెట్లో బ్రాహ్మణుల్లో నేనూ అల్లే. అని తనపైనే 'జోకులు' వేసుకోగల హాస్యచతురుడు విదూషకుడు. పంచమాంకంలో చారుదత్తుని ఇంటికి వసంతసేన వస్తుంది. ఆ సందర్భంగా చేట విదూషకుల మధ్య జరిగిన మాటలు, చేష్టలు హాస్యరసభరితాలు. వసంతసేన వచ్చిందని చెప్పడానికి—

చేట - ...కస్మిన్ కాలే చూతాముకలితా భవన్తి? ఏ కాలాన మామిడిచెట్లు పుష్పిస్తాయి?

విదూ - అరే దాస్యాః పుత్ర గ్రీష్మే. ఓరి తొత్తుకొడకా గ్రీష్మంలో కాదటరా.

చేట :- అరే నహి, నహి. అరే కాదు కాదు.

విదూ - (చారుదత్తు నడిగి తెలిసికొని) మూర్ఖ వసంతే. మూర్ఖుడా వసంతంలో,

చేట - ..కుసుమృద్ధానాం గ్రామాణాంకా రక్షాం కరోతి. కుసంతన్నమైన గ్రామాలకి రక్షణ ఎవరు?

విదూ - అరే రథ్యా. వీథి.

చేట :- అరే నహి, నహి అరే కాదు, కాదు.

విదూ:- (చారుదత్తు నడిగి తెలిసికొని) అరే దాస్యాః పుత్ర సేనా. ఇలా ఉం

టుంది వారి సంభాషణ. వసంతసేన వచ్చింది అని చెప్పడానికి చేటుడు చేసిన తతంగం ఇది. అయితే అదే మాట చారుదత్తునికి చెప్పడానికి విదూషకుడు వయస్యా చారుదత్తా! మా ధనికుడు వచ్చాడు అంటాడు. ఇలా ఉంటుంది విదూషక హాస్యం. ఇక ఆరో అంకంలో వీరక చందనకుల సంవాదంలో చక్కని హాస్యం మిళితమై ఉంది.

చోరుడైన శర్విలకుని పాత్ర ప్రవేశం నుంచి నిష్క్రమించేవరకూ చక్కిలిగింతలు పెడుతుంది తన చోరకళా నైపుణ్యాన్నంతటినీ వెల్లడిస్తాడు ఆ చోరశిఖామణి. సారంగం తవ్వడానికి కొలదారం లేకపోతే జందెముంది కదా! అని అది తన కెన్ని విధాల ఉపయోగమో-

ఏతేన మాపయతి భిత్తిషు కర్మమార్గ
మేతేన మోచయతి భూషణ సంప్రయోగాన్
ఉద్ఘాటకో భవతి యన్త్ర దృఢే కవాటే
దష్టస్య కీటభుజగైః పరివేష్టనంచ.
8.16

ఈ జందెంతో కన్నం త్రవ్వడానికి కొలత తీసుకోవచ్చు, నగల సీళ్ళని విడదీయొచ్చు, తలుపుగడెల్ని తప్పించొచ్చు, పాములు మొదలైన విషకీటకాలు కరిస్తే విషం పైకెక్కకుండా కట్టు కట్టొచ్చు అంటాడు. తర్వాత విదూషకుని స్వహస్తాలతో సువర్ణభాండాన్ని చోరుడు కిచ్చించున్నివేశం ఆద్యంతమూ హాస్యభరితం.

ఈ విధంగా మృచ్ఛకటికం ప్రతి అంకంలోనూ హాస్యం అలంకరించబడింది. ఇలాంటి రూపకం మన భారతీయ సాహిత్యంలో 'నభూతో నభవిష్యతి' అనడం అతిశయోక్తి కాదు.

—0—

కన్నడదాసద్వయం

—శ్రీ మంతెన సూర్యనారాయణరాజు, ఎం.ఏ.,

"నిన్న కమూనక నోరు లేదయ్యా!
అనంత అపరాధము నాలో నుందుటచే ." అనో లేదా
"అపరాధిని నేను కాను
అపరాధం లేదు నాకు..." అనో

పాడుకుంటూ కర్నాటక రాజ్యంలో హరిదాసులు ఇంటింటికీ తిరిగి మధురగానాన్ని పంచిపెడుతుంటారు. నాడూ నేడూ హరిదాసు లనేవాళ్ళు ఇటు తెలుగునేల నాలుగు చెరగులా, కన్నడనాడులోనూ సంచరిస్తూనే వున్నారు. అసలు ఈ హరిదాసు లెవరు? వారి కృతులు ఎటువంటివి? అన్న జిజ్ఞాసతో చూస్తే కన్నడ సాహిత్యంలో హరిదాసపరంపర ప్రత్యేకంగా కన్పిస్తు గోచరిస్తుంది. కన్నడిగులు చెప్పిన దాని ప్రకారం మధ్వాచార్యుల ద్వైత మతతత్వాన్ని అంగీకరించి, ఆ మత ప్రచారానికి పూనుకున్న భక్తులే ఈ హరిదాసులు.

పదహారో శతాబ్దంలో హరిదాసులు తమ కీర్తనల ద్వారా హరి (విష్ణు) తారతమ్యాన్ని ప్రచారం చెయ్యడం మొదలెట్టారు. అంతకుపూర్వం 15వ శతాబ్దానికి చెందిన శ్రీపాదరాయలు ఈ పరంపరలో మొదటివాడంటారు. ఆయన తర్వాత కాలానుపూర్వంగా వ్యాసరాయలు, వాదిరాజు, పురందరదాసు, కనకదాసు, విజయదాసు, గోపాలదాసు, జగన్నాథదాసు, ప్రసన్న వెంకటదాసు లను లబ్ధప్రతిష్ఠులనుగా పేర్కొనవచ్చును. వేలకొలదీ వెలువడిన వీరి కృతులకు కన్నడసాహిత్యములో ఒక విశిష్టస్థానం వుంది.

ఈ హరిదాసులయొక్క కీర్తనల బంధాన్ని పరిశీలిస్తే అవి సంగీతం ఆధారంగానే నిర్మించబడ్డాయనేది సుస్పష్టం అవుతుంది. వాటిలో ప్రధానంగా కనిపిస్తూవుండేది దేశీయమైన లయ, వాటిని ఖచ్చితంగా గణవిభజన చేయటం అసాధ్యమైన విషయం. మాత్రాగణాలుగా కాని, అక్షరగణాలుగా కాని వీటిని విభజించటం సాధ్యమయ్యే పని గాదు, అక్కడక్కడా సాంప్రదాయికమైన షట్పది, ఏళె, త్రిపది, సాంగత్య- మొదలైన లయలను మనం గుర్తించగలిగినా కట్టుబాట్లకు అతీతమై సంగీతాన్ని ఆశ్రయించుకొన్నవి ఈ హరిదాసులయొక్క కీర్తనలు. 'కీర్తన', 'సుళాది', 'ఉగాభోగా'- అని మూడు భాగాలుగా కన్నడిగులు హరిదాస సాహిత్యాన్ని విభజించారు. అయితే కీర్తనలోమాత్రం పల్లవి, అనుపల్లవి, నుడి, అనేవి వుంటూ చివర రచయిత పేరుకూడా వుంటుంది. మన తెలుగు వాగ్గేయకారుల్లో కూడా త్యాగరాజస్వామివారి పేరు కొన్ని కీర్తనలలో గోచరిస్తూ వుంటుంది కదా! కన్నడిగుల కీర్తనలలోని "నుడి"లో నాలుగుపాదా లుంటాయి. బహుశా మన చరణం అంటే నాలుగుపాదా లుంటాయి. అలాగే వాళ్ళ నుడిలోనూ నాలుగుపాదా లుంటూ అని సరిపెట్టుకుందాం! పల్లవిలో కీర్తనకారుడి విశిష్టమైన అనుభవం కేంద్రబిందువై యుంటుంది. ఇక అనుపల్లవి, నుడి ఈ భావనను పరిపోషకాలై వుంటాయి.

ముఖ్యంగా ఈ వ్యాసంలో నేను చెప్పదలచుకున్నది కన్నడ హరిదాస

సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన హరిదాసు సంకీర్తనకారులైన పురందరదాసు, కనకదాసులను గురించి మాత్రమే. పురందరదాసును గురించి కొంత విన్నవించుకుంటాను. శ్రీకృష్ణదేవరాయలవారి గురువులైనటువంటి వ్యాసరాయస్వాముల ప్రియశిష్యులైన పురందరదాసు 16వ శతాబ్దంలో జీవించిన మహానుభావుడు. ఒక విధంగా చెప్పాలంటే కర్ణాటక సంగీతానికి ఆదిగురువు, ఆదిపురుషుడు ఏమైనా అనుకోవచ్చును. అసలాయన ఈ హరిదాస కూటమునకు ముఖ్యాతిముఖ్యుడు అంటేపోరా! భక్తిజ్ఞానవైరాగ్యములతో నిండిన లక్షలాది కీర్తనలను ఆయన రచించారు.

భక్తులలో భక్తశిఖామణి, గాయకులలో గాయకశిరోమణి పురందరదాసు. ఆదిలో శ్రీమంతుడైనా వరహ లోభిగా వున్న పురందరదాసు ఏదో బలీయమైన సంఘటన కారణంగా వైరాగ్య చిత్తవృత్తిని అలవరచుకుని సర్వసంగపరిత్యాగి అయినట్లు విజ్ఞులు చెబుతారు. "పురందర విఠల" అన్నది పురందరదాసు కీర్తనలలో గల ముకుటం. అత్యంత హరిభక్తితో భావగీతాలు సంకీర్తన చేసినా పురందరదాసు సమాజాన్ని (ఆనాటి) విస్మరించలేకపోవడం ప్రశంసార్హం! సామాజిక జీవనంలో తనది ఒక పాత్ర అని తెలిసిన పురందరదాసు అక్కడక్కడా సందర్భానుసారంగా సామాజికమైన దురాచారాలను విమర్శించినట్లు మనకు దృగ్గోచరమౌతుంది. ఈయన మాధ్వమతావలంబి.

ఒక కీర్తనలో 'కహివ్వ బేవో' వుందే ఫలమేమి, వేము (వేప)ను బెల్లంలో వుంచితే ఫలమేమి? మడి మడి మడి అంటే ఏమి లాభం, దుర్గుణాలు మనస్సులో పెట్టుకుంటే కాదు. మనసును శుద్ధిచేయగలరా కాని మనసును శుద్ధిచేయగలరా - ఇవన్నీ చూస్తుంటే నవ్వు వస్తున్నది" అంటాడు పురందరదాసు. సమాజములో దైవభక్తి, నీతి, నిష్ఠ, ధర్మం అభివృద్ధి పొందాలని ఆయన తీవ్రఆకాంక్ష. జన్మలలో మానవజన్మ చాల గొప్పదన్నది ఆయన నమ్మకం.

మనశ్శుద్ధి లేకపోతే మంత్రాలు జపించినా ఫలితం శూన్యం. తనుశుద్ధి లేకుంటే తీర్థయాత్రలు చేసినా మాత్రం ఏమి ఫలితం. అంత (చిత్త) శుద్ధి లేకుండా బయటమాత్రం బాగుంటే వాళ్లు చేపలు, మొసళ్ళలాగుంటారు. వాళ్ళంతా శ్రీశైలంలో కాకులవంటి భక్తులు. ఈ దొంగ భక్తుల్ని చూచి పురందరవిఠలుడు నవ్వుకుంటాడు. కన్నడ కీర్తన- పై అర్థం ఇందులో అగుపిస్తుంది.

"మనశుద్ధి ఇల్లదవగె మంత్రద ఫలవేను
తనుశుద్ధి ఇల్లదవగె తీర్థద ఫలవేను
మిందల్లి ఫలవేను మీను మొసళె యంతె
నిందల్లి ఫలవేను శ్రీశైలద కాగె యంతె
హోరగె మిందు ఒళగె గమియద నరకందు
బెరగాగి నగుతిద్ద పురందర విఠల" అని.

అదేవిధంగా అసహ్యకరమైన సంసారము మీద కొంచమైన ఆశ లేకుండా ఈ సాగరాన్ని ఈదవలెను. ఇందులో వుండి జయం పొందవలెను. తామరాకు పై నీటిబొట్టు మాదిరి జీవితమున ప్రేమతో మెలగుచు రాముని స్మరించుచు కామిత కాలం (కొద్దికాలం) గడపవలెను. ఊడి మామిడిపండులో విత్తనం పండులో కాకుండా వేరై వున్నట్టుగా సంసార సాగరంలో చిక్కబడక ఆశ విసర్జించి కృష్ణుని ధ్యానించవలెను. మాంసము కొరకు ఆశతో చేప గాలమునకు చిక్కినట్టుగా మోసపోక విఠలుని స్మరించుచూ సంసారసాగరం మీదవలె, సంసారమునే అంటిపెట్టుకొని జయము గాంచవలె అంటాడు.

'ఈసబేకు ఇద్దు జైసబేకు
హేసిగె సంసారదల్లి ఆశ లేకమాడ
ద్యాంగె!
తామరస జలదంతె ప్రేమవిట్టు భవదొళు
స్వామిరాముని మనపాడి
కామిత కైకొంబరెల్ల!
గేరుహణ్ణి నల్లి బీజ వేరిదంతె సంసారది
మీరిఆసె మాడద్యాంగె
ధీరకృష్ణ నెనెవరెల్ల!
మాంసదాశెగె మత్స్య సిలుకి
కొంసె పట్టువరియంతె
మోసహోగద్యాంగె జగదీశ
పురందర విఠల నెనెన్నత.

మరో కీర్తనలో "ఓ విఠలా! నీవంటి తండ్రి నాకున్నాడు నీవంటి యజమాని నాకున్నాడు. నీవు లేవు. నీవంటి ప్రభువు నాకున్నాడు. నీవు లేవు. నీకే పరదేశి. నేను స్వదేశిని. నీ రాణి లక్ష్మి నాకు తల్లిగా వుంది. నాకు ఉన్న తల్లిదండ్రులు నీకెవరయ్యా! స్వామీ! అంటాడు. ఆ కీర్తన క్రింద ఉదాహరిస్తాను.

"నిన్నంథ తందె ఎనగుంటు నినగిల్ల
నిన్నంథ స్వామి ఎనగుంటు నినగిల్ల
నిన్నంథ దొరెయుబ్బ ఎనగుంటు నినగిల్ల
నీను పరదేశి నాను స్వదేశి
నిన్న అరసి లక్ష్మి ఎనగె తాయి యాగుంటు
ఎనగిద్ద తాయందె నినగారయ్యా పురందర
విఠల" ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా వున్నాయి పురందరదాసు కీర్తనలు.

ఇటువంటి దాసద్వయంలో ద్వితీయుడైన కనకదాసును గురించి మనవి చేస్తాను. ఆయన 16వ శతాబ్దిలో ప్రఖ్యాతిగా పేరుపొంది చిరంజీవిత్వంలో మహాభక్తుడై కొనియాడబడినవారుగ అనిపిస్తారు. కనకదాసు 'కురుబ' కులమున జన్మించినప్పటికి సమకాలిక జాత్యహంకారముచే ఈసడించబడి తన భక్తివైరాగ్యములచే అందరి మన్ననలు గాంచిన మహాపురుషుడు. ఆయన

కీర్తనలు కన్నడదాస సాహిత్యానికి అలంకారము లనదగినటువంటివి.

పైని చెప్పుకున్నదాన్నిబట్టి పురందర దాసు కాలమువాడే కనకదాసని మనకు అవగతమౌతోంది. పురందరదాసును, కనకదాసునూ కన్నడిగులు అశ్వినీదేవత లనడం వాడుకలో వుంది. వ్యాసరాయల శిష్యులైనవీరిద్దరూ దాసవాఙ్మయ ప్రతిష్ఠను పెంచారు. వీరిద్దరికి దాసవాఙ్మయ కర్తలుగా పోలిక వున్నా ఇద్దరూ ప్రత్యేక వ్యక్తిత్వ మున్నవారే అని చెప్పుకోవచ్చును. కనకదాసు విషయంలో మనం చెప్పుకోవలసిన ఒక ప్రత్యేకత ఏమిటంటే ఈతడు ఏ మతానికీ లోబడని భాగవతుడు. కనకదాసు కేవలం కీర్తనలే కాకుండా కొన్ని కావ్యాలనూ రచించాడు. షట్పది, సాంగత్యం- అనే ఛందస్సులకు చెందిన సాహిత్యచరిత్రలో కనకదాసు కొక ప్రత్యేకతవుంది. ఈయన రచించిన 'మోహన తరంగిణి' సాంగత్య మనే ఛందంలో వుంది. 'రామధ్యాన చరిత్రె', 'నళచరిత్రె', 'హరిభక్తిసార'- అన్నవి భామినీషట్పదిలో వున్నాయి.

కనకదాసు గ్రంథాలలో 'మోహన తరంగిణి'లో సుమారు 8200ల సాంగత్య లున్నాయి. కామదహనం, మన్మథుని పునర్జననం, ఉష-అనిరుద్ధుల కథ, బాణాసుర విజయం మొదలైన ఉపాఖ్యానాలతో కూడిన ఈ రచనకు 'కృష్ణచరిత్ర' అన్న నామాంతరంకూడా వుంది. అష్టాదశ వర్ణనలతో కూడిన ఈ గ్రంథాన్ని రచించే కాలానికి కనకదాసు వైష్ణవం స్వీకరించారేమో అనిపిస్తుంది. ఈయన కావ్యాలలో 'నళచరిత్ర' ప్రసిద్ధమైంది. భామినీషట్పదిలో వ్రాసిన ఈ గ్రంథంలో మితిమీరిన వర్ణనలు కనిపించవు. సజీవమైన పాత్రచిత్రణ, హృదయాలను కదిలించే సన్నివేశాలూ కలిగిన నలచరిత్రకు కన్నడ సాహిత్యంలో విశిష్టమైన స్థానం వుంది.

'హరిభక్తసార' అన్న గ్రంథంలో సుమారు నూరు పద్యాలున్నాయి. ముఖ్యంగా ఈ గ్రంథంలో ఆసాంతం భావరమ్యత అడుగడుగునా గోచరిస్తూనే వుంటుంది. మరో రచన 'రామధ్యాన చరిత్రె'- దీనిలో 150 పద్యాలున్నాయి. ఇది ఖండకావ్యం. విచిత్రమైన కథ. రావణవధ తర్వాత శ్రీరామచంద్రమూర్తి నవధాన్యాలలో ఏది శ్రేష్ఠమనే జిజ్ఞాస కలిగి చివరికి రాగులు విశిష్టమైనవని తీర్మానించాడట. ఇది కాల్పనికంగా గొప్ప భావనాపటుత్వం వుండే కావ్యరాజంగా భాసిస్తుంది.

భక్తియొక్క భావాల్ని వైవిధ్యంతో పాటు చూడాలంటే కనకదాసు కీర్తనలలో అది ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. ఈయనగారి వ్యక్తిత్వం కూడా సాక్షాత్కరిస్తుంది. హరికి సర్వస్వాన్నీ అర్పించుకున్నటువంటి పరమ భాగవతోత్తముడు కనకదాసు. ఆనాటి సమాజానికి ప్రతిబింబాలై వెలసిన మధ్వాచార్యులవారు, రామానుజాచార్యులవారూ ఇద్దరూ కనకదాసుపై ప్రభావం చూపారు. అయితే ఒక్క విషయం. మతప్రచార మన్నదే కనకదాసుయొక్క ప్రాథమిక ఉద్దేశం కాదు. నీతి, వేదాంతం వుండే రచనలే కనకదాసువి ఎక్కువగా కనిపిస్తాయి. అవి సర్వశ్రేయోదాయకంగా భాసిస్తూ జనావళికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయి.

ఒకటి రెండు ఉదాహరణలు చూపి ఈ వ్యాసాన్ని ఉపసంహరిస్తాను.

"జపవమాడిదరేను తపవమాడిదరేను
కపటగుణ విపరీత విద్దవరు
అదిగుయనరియదె అత్తిత్తలు హొరళి
వేదశాస్త్రగళోది కాయారలు
అదియనుకాణ ముదిరుతిద్దుకాలకెంటు
వాదతర్కదొళిత భేదవాదిగళు ॥

అనగా మోక్షము తెలిసినవారు, నోరు అరిపోయేట్టు వేదశాస్త్రాలు చదివి ఆది గురువును తెలుసుకోలేక అటుఇటు పొర్లే వారు, అనేక హేతువాదములు, తర్కములు వల్లిస్తూ మూలమేదో తెలుసుకోలేని వాళ్ళు ఎన్ని జపతపాలు చేస్తే ఏమిటి? అంతా వ్యర్థం. మనిషిని ఉన్నతమైన స్థితికి తీసుకుపోయేవి అతని మంచి ప్రవర్తన, జ్ఞానము. జపతపాదులూ, వేదశాస్త్రాలూ పఠించినంతమాత్రాన మనిషిని ఉన్నతునిగా చెయ్యలేవని దాని భావం. మరో కీర్తనలో అంటాడు.

"కుల కుల కుల వెన్నుతిహరు
కులవ్యావుదు సత్య సుఖవుళ్ళజనరిగె
కెసరొళు తావరెహుట్టలు అదకందు
ఓసజా ధనిగర్పసలిల్లవె ."

అర్థమేమంటే "కులము కులము అంటూ ఎన్నుకుంటారు. సత్యసంధులకు జ్ఞానులకు ఏ కులమైతే ఏమి? బురదలో పుట్టిన తామరపువ్వును శ్రీహరికి సమర్పించరా?" అని. ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కకు మించిన కీర్తనలు ఉన్నాయి.

కన్నడ హరిదాస సాహిత్యంలో అటు పురందరదాసు ఇటు కనకదాసు ఇద్దరూ ప్రతిభ, వ్యుత్పత్తి, భక్తితారతమ్యము వున్నటువంటి వ్యక్తులుగా గోచరిస్తారు. మూడుముక్కలలో ఒకరిని మించి ఒకరు కన్నడ హరిదాసు సంకీర్తనాచార్యులుగా సాహితీలోకంలో గణుతికెక్కారు. తెలుగులో ఒక త్యాగరాజునో, క్షేత్రయ్యనో గురించి ఎంత చెప్పుకుంటామో కన్నడిగులుకూడా వారిద్దర్నీ గురించి అంతగా చెప్పుకుంటారనడం అతిశయోక్తి కాదేమో !

'నీ మనిషిని నేను' - సమీక్ష

—శ్రీ కాకరవర్తి మార్కండేయులు

'విద్యార్థి జీవిత మహాగీతం ఒక మధురకావ్యానికి మరపురాని పేజీ కావా' అంటూ తన ఉపాధ్యాయ వృత్తికి కవితా ప్రవృత్తిని జోడిస్తూ, అనురక్తసంబంధంతో నీమనిషిని నేనంటూ తన విద్యార్థులకు అభయం ఇస్తూ చెప్పిన కవితను పతాకశీర్షిక చేస్తూ 'నీమనిషిని నేను' అనే కవితా సంపుటాన్ని వెలువరించారు శ్రీ పి. వి. ఎల్. సుబ్బారావుగారు.

'ప్రతిధ్వనుల సుబ్బారావు'గా పేరొందిన వీరి యీ కవితా సంపుటం ఒక ప్రత్యేకత సంతరించుకొంది. అదేమంటే విజయ భావన సమర్పణలో వెలువడ్డ యీ గ్రంథమువు ప్రథమపుష్పకం వీరి తొలికవితా సంపుటం కావడమే. తమ సంస్థ సమర్పణలో దీన్ని వెలువరించి అందచందాల విద్యాదమే కాకుండా పీఠికలో మంచిమాటలనెందను కూడ బహూకరించారు డా. ఆచార్య భావశ్రీగారు.

తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు శ్రీమతి పెద్దాడ సుబ్బలక్ష్మి శ్రీ పెద్దాడ వెంకట లక్ష్మీనరసింహారావుగార్లకు ఈ సంపుటాన్ని అంకితం ఇస్తూ వారి ఆశీస్సులే నాజీవితంలో ఉషస్సులని వినమ్రతతో విన్నవించుకున్నారు. కృతికర్త.

ఇందులో మొత్తం ముప్పై అయిదు వచన కవితలున్నాయి. అందులో కొన్ని మినీ కవితలు

అయితే ఈ కవితాసంపుటాన్ని ఎందుకు సమీక్షించాలి? ఎందుకు చదవాలి అన్న దానికి డా. ఆచార్యభావశ్రీగారి మాటలవల్ల నాకు తోచిందేమంటే ఈ కవి మన క్షేమాన్ని కోరి, హృదయం వినిపించే కవితారాగాలు ఆలపించారు. సమాజాన్ని తట్టి లేపి కర్తవ్యోన్ముఖంగా పయనింపజేసే ప్రయత్నం చేసారు. ఈయన వ్యక్తిత్వ, కవిత్వ తత్వాలు ప్రతివాణ్ణీ తనవాణ్ణిగా చేసుకొనే సాధనాలు. అందుకే దీన్ని చదవాలి' అని.

ఇందులోని మొదటికవిత శబ్దం 'రమణీయార్థ ప్రతిపాదక శబ్దమ్ కావ్యమ్' 'వాక్యం రసాత్మకం కావ్యమ్' అనీ ఆలంకారికులు కావ్యనిర్వచనం చేస్తారు. చింతామణి కర్త 'విశ్వశ్రేయఃకావ్యమ్' అని కావ్యప్రయోజనాన్ని నిర్వచించాడు. ఈ వైభవాన్ని క్రోడీకరిస్తూ సర్వమయమైన శబ్దాన్ని మొదటి కవితా శీర్షికగా ఎన్నుకొని.

శబ్దం-వాక్యం

గేయం-కావ్యం అది ఏదయినా మానవుని జీవితసమరంలో వరమై శుభమైనా నిలవాలని కోరుకుంటూ తమ ఆత్మీయత ప్రదర్శిస్తున్నారు. ఈశబ్దం అనే కవితలో శ్రీ పి. వి. ఎల్.

'జీవించడం, ప్రేమించడం అయస్కాంత ధ్రువాల్లాంటివని, ప్రేమించి జీవించవాళ్ళు జీవించి ప్రేమించే వాళ్ళను వెతుక్కోవాలని విభిన్న ధ్రువాలు అనే కవితలో అంటూ అయస్కాంత విభిన్న ధ్రువాలు కలుసుకుంటాయనే శాస్త్ర విషయాన్ని ఇందులో పొందుపరచారు వీరు.

దృష్టి అనేకవితలో 'అంతరాల్ని సృష్టించే దృష్టి తొలగించుకో, నిశితదృష్టి కల్గించుకో' అని ప్రబోధిస్తున్నారు ఇదే కవితలో.

'వెలుగు వెనుక చీకటి ఉంది.
సుఖం వెనుక దుఃఖంవుంది.' అంటూ చెప్పిన చరణాలు దానికి వ్యతిరేక భావం ఇస్తున్నా' అగాధమౌ జలనిధిలో ఆణిముత్యమున్నటులే శోకాన మరుగునదాగి సుఖమున్నదిలే' అనే సినీగేయంచరణాలను జ్ఞాపకం చేస్తాయి. జీవితం ఒక్కొక్కరికి ఒక్కో విధంగా భ్రమ కల్గిస్తుందని అందుకే జీవితం ఇల్యూషన్ అంటారు మరో కవితలో.

'నువ్వుల్లో నూనెలా, చెకుముకిలో నిప్పులా ప్రతి వాడిలోను అదృష్టందాగి ఉంది' అంటారు వీరు అదృష్టవంతుడనే ఖండికలో. అద్దంలో ప్రతిబింబం చూసుకొని అబింబం అనే మాటలువింటే నీ అంత అదృష్టవంతుడు మరొకడుండడని భావిస్తావు. ఉంటేవాడు నీకొడుకే అవుతాడు. అంటారు. అంటే 'పుత్రాదిచ్ఛేత్పరాజయమ్' అను సూక్తిని ఆధారం చేసుకొంటే నీ కొడుకు నిన్ను మించిన అదృష్టవంతుడైతే వాడిచేతిలో నువ్వు పరాజయం కోరుకోవచ్చు అనే భావం వ్యక్తమౌతుంది.

నేటియువతీ యువకుల నైతిక పతనాన్ని ఎత్తి చూపుతూ ఏ వైపూ మొగ్గకుండా ఇరువురి కోసం 'అతడు' 'ఆమె' అనే రెండు కవితల్ని వ్రాసారు కవి. 'ప్రేయసి విషయంలో కృష్ణుణ్ణి, పెళ్ళాం విషయంలో రాముణ్ణి, ఇది నా తిరుగులేని పాలసీ' అనే యువకుణ్ణి, 'హాబీగా ప్రేమిస్తూ హాబీగా ముద్దిస్తూ సంసార జీవితాని కోసం భర్త, సరదాజీవితానికి బోయ్ ఫ్రెండూ ఇది నేను నేర్చుకొన్న ఫిలాసఫీ' అని ప్రియుణ్ణి స్వాగతం పాలు చేసే యువతినీ సమానంగా నిరసించారు తమ కవితల్లో.

కొత్త కోయిలనూ, వేపచెట్టునూ, మావిని ఆదర్శంగా తీసుకొని సంపద పెంచుకోవడం పంచుకోవడానికే అనే

ఉగాది సందేశం అందించారు సుబ్బారావు గారు. 'కష్టాలయుద్ధంలో ఓడిపోయి భయంతో దూరంగా వెళ్లకు దాకుడు కావద్దని వాటిని మోసే శక్తి నీకు లేదని అవి నిన్ను మోసేస్తాయని హితం ఉపదేశించారు' 'అలవాటు' అనే కవితలో.

నేటి ప్రజాస్వామ్యాన్ని 'గణతంత్ర రాజ్యం' అనే కవితలో చూపిస్తూ
'భగత్ సింగ్ జన్మించిన భరతభూమిలో
వంచనచేసే వాళ్ళు బాగా జీవిస్తున్నారు'
'పదవిదక్కని ప్రతివాడూ
తన పేర ఒక పార్టీని స్థాపిస్తాడు' అంటూ
'ప్రజలు పరమాణువులే
అయితే ఎప్పుడు బ్రద్దలవుతాయో తెలియదు.
బ్రద్దలయిన నాడు
అధికార వైభోగం - అరక్షణంలో బూడిద' అని హెచ్చరిస్తున్నారు.
కట్నాలకు కానుకలకే మగజాతిని నిరసిస్తూ.
ఆశయాలు_ఆదర్శాలు గూర్చి
ఆవేశంగా మాట్లాడే వాడు
అవసరం_ఆశయం ప్రక్క ప్రక్కన
నిలబడితే
అవసరమే నా ఆశయమని నిరూపిస్తాడు.'

అంటారు. పాలుపంచుకోవడం కోసమే అంత్యకాలంలో పెంచిన తల్లిదండ్రుల ప్రక్కన చేరడం మానవ జీవితంలో సహజం. అలాంటి మనిషి జీవితాన్ని చెట్టుతో పోలుస్తూ రమ్యంగా చిత్రించారు 'చెట్టు' అనే కవితలో.

'తమస్సు తొలగించే ఉషస్సు కోసం తపస్సు' చేయమని స్వాతంత్ర్య కోవెలలో నిలిచి సమతా వేణుగానం వినిపించమని ప్రబోధిస్తున్నారు.
నేడు_'ఇవాళ ఏదయినా నిజం ఒక్కటే
గొప్పవాడు ఎదుగుతూనే ఉన్నాడు
పేదవాడు దిగజారుతున్నాడు
సగటుమనిషి అందరికీ వెగటవుతున్నాడు
అంటూ 'అందుకే మేమూ_రియలిజం
నమ్ముతాం
యుగాల బ్రిడ్జి దాటి
విజన్ పెంచుకుంటాం
రీజన్ తెల్సుకుంటాం సొల్యూషన్ కన్గొంటాం' అంటూ హామీ ఇస్తున్నారు 'నేడు_మేము' అనే కవితలో.

గాయం నుంచి అమృతం చిలికించి మధుర గేయం' పలికించడానికి ప్రయత్నిస్తున్న మనిషిగా 'నేనొక మనిషిని' అనే గేయంలో దర్శనమిస్తారు. ఆస్తికత్వాన్ని ప్రతిపాదిస్తూ సృష్టిస్థితికి శక్తిస్వరూపుడైన ఒకడున్నాడని చెబుతారు 'ఒకడున్నాడు' అనే గేయంలో.

ఇందులో క్షణాల నేత ఒక మినీకవిత 'ఏదో ఒక క్షణంలో జననం, మరేదో క్షణంలో మరణం. ఈ రెండు క్షణాల మధ్య నిరీక్షణం; మనజీవనం' ఇది.

'కన్ను తెరిస్తే జననం, కనుమూస్తే మరణం - ఈ రెంటి మధ్యజీవితం రెప్పపాటుకాలం' ఇత్యాదిగా ఉన్న చంద్రశేఖర్ గారి మినీకవిత' కంటె తెలివికి అనుసరణగా నడిచిందని చెప్పచ్చు.
నీమనిషిని నేను అనే పతాక శీర్షికలో
'రక్తసంబంధం లేకున్నా
అనురక్త బంధం పెనవేసికొంటూ
నీతో కలిసి మెలిసి జీవిస్తూ ఉంటే
అనుక్షణం పులకించే వాడను
అన మన్న మాట విను

'నీ మనిషిని నేను' అంటారు తనవిద్యార్థుల నుద్దేశించి. తన వృత్తికి తానిచ్చే గౌరవం వ్యక్తమౌతుంది దీని వల్ల.

'ఆరోగ్యవంతమైన యువతే దేశ సౌభాగ్యం' అంటూ 'ఈసురో మంటూ ఉండక విసిరిన ఈ పెలాదూసుక పోవ్వాంటారు.' 'దేశసౌభాగ్యం అనే కవితలో ఈ దేశానికి తాను నవ్వు-పువ్వు ఇవ్వగల నంటారు మరో కవితలో.

ఈవిధంగా 'జవం,' 'సంవేదన,' 'సంక్రాంతి,' 'దొరకదు,' 'వ్యక్తి-శక్తి,' 'శబ్దసహాయం,' ఎదిగినవ్యక్తి,' 'మనిషిపిల్ల' 'మతానికి మచ్చ', 'శాస్త్రజ్ఞు_జీవితం,' మనిషి ఏంచేయగలడు' మొదలుగా గల శీర్షికలతో విభిన్న విషయాల్ని పొందుపరచిన కవితల్ని ఈ సంపుటంలో చేర్చారు కవిగారు.

ఈ కవితాసంపుటంలోని కొన్ని కవితల్లో సందర్భానుసారంగా తనకున్న గణితభౌతికాది శాస్త్రపరిజ్ఞానాన్ని చదువరులకందిస్తున్నారు సుబ్బారావుగారు.

'మనిషికిసే ఆనందవృత్తానికి ఆరోగ్యమే కేంద్రం,' సుఖంశాంతి భుజాలను నిలబెడ్తే భూమి ఆరోగ్యం' 'నీవుకాంతి జ్ఞానచతుర్భుజంలో ఒక భుజాన్ని నేను' ఇత్యాది విషయాలు 'మంచు కరిగితే నీరవుతుంది. నీరు మరిగితే ఆవిరి, ఆవిరి కణాలు హద్దులు చెరుపుకుంటే నీరు' అనే విషయాలు, అయస్కాంత విభిన్న ధ్రువాలు కలుస్తాయనే విషయం భూమ్యాకర్షణ శక్తిని గురించి చెప్పడం ఇవన్నీ పై విషయాన్ని నిరూపిస్తాయి.

ఈ కవితల్లో శబ్దాలంకారాలు అర్థాలంకారాలు కూడా చక్కగా చోటు చేసుకున్నాయి. విస్తరభీతితో అవి ప్రస్తావించకున్నా చదువరులు గ్రహించగలరు. అయినా ఒకటి రెండు మచ్చుకి.
శ్రుతి_స్మృతి అనే కవితలో.

'ఎవడో నీ చెంప పగులగొడుతూంటే, నీయిల్లు తగుల బెడుతూంటే ...' అంటూ ప్రారంభించి' రెండో చెంప చూపిస్తావా, వరుణదేవుణ్ణి వేడుకుంటావా, ఇత్యాదిగా అంటూ క్రమాలంకారం పొందుపరుస్తారు. అలాగే నీ మనిషిని నేను అనే కవితలో రూపకాలంకారం నిక్షిప్తమై ఉంది.

ఈవిధంగా వైవిధ్యం ఉన్న రాశితో పాటు వాసికూడా ఉన్నకవితల్ని పొందుపరచిన శ్రీ సుబ్బారావుగారి 'నీ మనిషిని నేను' అనే కవితా సంపుటాన్ని 'మనిషి' కావాలనుకున్న ప్రతివాడూ చదివి వర్ధమాన కవిని ప్రోత్సహించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.

... — ...

ఉద్యోగంలో శ్రీకృష్ణుఁడు

—శ్రీ బొడ్డెపల్లి వేంకటరమణమూర్తి,
బి యస్‌సి., బి యిడి.,

పనసకాయ దొరికినప్పుడే తద్దినము పెట్టుమని ఒక లోకోక్తి. అభిమన్యుని వివాహమహోత్సవము వైభవోపేతముగా జరిగింది. దినచతుష్టయానంతరమున విరాటుని సమాగతులైన ధరణీశులు నానావిధంబుల కృష్ణ యుధిష్ఠిరులతో సంభాషణలు చేయుచుండ పాండవ కార్యార్థులై; వారందరిని ఏకత్రాటి పైకి తెచ్చే ప్రయత్నములో కృష్ణుడు కదియుకవచనంబులు వారించి వారల గల యందగను గాని, మాయాద్యూతమున లో రాజ్యము గోల్పోయి పంద్రెండేండ్లరణ్య వాసము, ఒక సంవత్సరము అజ్ఞాతవాసంబుల యందు పాండవుల క్లేశాన్ని ఉల్లేఖించి 'ధర్మమార్గంబు దప్పక తలఁపుఁ డొక్క టేల'గని కల్యాణవేదికపై యుద్ధబీజాన్ని విసురుతాడు. ఈ సందర్భములో మానవేంద్రుల సహాయం బడిగ్యమని 'అజఘుంబల విక్రమోదాత్తులైనను బలము లేక దీర్ఘ రణమున గెలువగ లేరు, సహాయులు కలిమి ననతంబులను గల సైన్యములు' గని పాండవులను రాజుల సహాయము కోరమని పరోక్షముగా హెచ్చరిస్తాడు. ఇంతలో ద్రుపదపురోహితుని కౌరవసభకు దూతగా పంపుటకు నిర్ణయిస్తారు. 'పాండవ లెస్స; వినసుపు గ్రంథమ్యోగము చంత హైన, రాజులెల్లన్ మాందర రావించి, క్రమంబొందగ మమంచ బిలువ బంపుఁ డొయ్యన విదప' అని మనసులోని మాటను బయటపెట్టే గమనార్హము. ద్రుపదుండు, ధర్మ నందనుఁడు వృకోదరాదులగు తమ్ములు కనుసన్న, చాలా యుధ ప్రభృతి యాదవలోకము తోడరా, మదంబున నిజపట్టణంబునకుఁ బోయె సముజ్జ్వల వైభవంబున.'

శ్రీకృష్ణుని సహాయాన్నర్థించేందుకు దుర్యోధనార్జునులు ద్వారక చేరుకుంటారు. కాని యతఁడు శయనింప, ముందు కౌరవాధి నాథు డరగి తలయంపి దెస నున్న కాసనమున నుండె; పదపడి కాల్కడ యుద్ధ కల్లఁ జని వినమ్రుఁడై నిలుచుండె సవ్యసాచి 'అంత మేలుకని కని కృష్ణుఁ డర్జును నాలోకించి, మరి కౌరవాధిపుగని, వచ్చిన కార్యము చెప్పుడన్న, కౌరవనాథుఁడు 'గయ్యము సేయు నగన్ సహాయముంగోర భవత్సహాయమున కంజనాభ వచ్చితి; మేము మీరు నీ కారణ మొక్కటూ హృదయంబునఁ జెప్పిన బాంధవంబునన్. మున్నెను గావచ్చితి నిన్ను; సుజనులైనవారు మొమ్మెని మాను మున్ గన్నంతగ నాకొండ్రని' అంటే 'నీవిట మున్న వచ్చితిది నిక్కము; పార్థునిఁ దొల్త గాంచితిని; గావున మీకు నిద్దఱకు గారవ మొప్పగఁ దోడుపాటు సద్భావము; దీని కిందులకు దప్పక యుం డగ నేర్పరించెద నీవల పెట్టుకొట్ట తగ నీవును నీతడుంగోరి కొండొగిన్' అనిత సే పార్థుని సుమర్పిస్తాడు కౌరి. అర్జునుఁడు నోరు కదపడు. ఓ సుమతి! కావలసిన వారు వడ్డిస్తే కడబంతిని కూర్చొ మన్నారు. సైన్యమేల! యుద్ధమెందుకు; అని ఒక్కమాట కూడా యనక' వారా యణాళి ధానుల వారల గయ్యము సేయు వార్లొకడు; కేనుఁరక నిరాయుధ వ్యాపారతనై యుండు వాడ పరమాప్తుఁ డైన యని సైన్య విభాగం చేసి తొలి తొలి కోరె కావున్ కాలునికిఁ దగుం బాడి మెయి' నని పెంచటి భాస్సు సవ్య సాచికిస్తాడు. వరుడు నారాయణునికోరు కొనగా, పొందిన మానసంబులో మిగి లిన బలములఁ గైకొని విర్గమిస్తాడు తరు ధూవిభుండు!

'నారాయణ గోపాలుర భూరిపరాక్ర ములఁ గురువిభుఁడు గొన, సంగ్రామా రంభ రహితు నన్నుం గోరి కొనుట నీవ మేలగు నె?'యని శౌరి పార్థుని భక్తి ప్రవ త్తులు పరీక్షిస్తాడు. అర్జునుడు శావను మించిన గడసరి! 'నేను రణంబునకు సహాయం బొల్లన్ విను. సుప్రసిద్ధుఁడవు నీవని నేనిసఁ జేరు నీకయును చెప్పాటన్, నీ కెదురై జయంబుగొనరా తట్టగుటం జేసి, విజయయశంబగు నీతోడుపలయున్; నీవు సమరంబు సేయమనికయుం బ్రియంబు; కావున నిన్నుం గోరికొంటి. కాని సారథ్యం బొనరింపు' మని ప్రార్థిస్తాడు. 'నీదగు కోర్కి దీర్పుటది నాకు వ్రతం బనఘా! తగ సారథ్యం బొనరించెద నీకు ననుమయుద్ధ క్రీడ' నని హామీ యిచ్చి వరుదోడొక్కని ధర్మతనూజు కొద్దకుం బ్రియమెసఁగం బనుదెంచెం గార్యా లోచనమును తగఁ జేయు బుద్ధి కౌరి గడంకన్.

ద్రుపద పురోహితుని వచనాలు, సం జయుని రాయబారము విఫలమైన యనం తరము తమ్ములు, ద్రౌపది వెంటరా ధర్మ జుడు మాధవు మందిరంబున కరిగి తమ కష్టనష్టములు విన్నవించి, యుద్ధంబున నైన సంధిరయే చేసి రాతలవినదిగా, తుదకు నైదూళ్ళిచ్చినం జాలునని చెప్పుమని 'నీవు సుయోధను పాలికిఁ బోవఁగ వలయనియు నొక్క బుద్ధి వాడ మెదుపవని సంశ యిస్తాడు. అంత గృష్ణుండు 'నా ధృత రాష్ట్రుడు నట్టివాడ, తత్తనయుల యేల!

నీ పలుకు పథ్యము నీ తలంపే పెంపొంగి తిన్ననయ్యున కింక దక్కదు, వినక వంతే వినుమేను నిక్కమల్లిన వచటం గలండె రణకేళి మార్గాన నొక్కదేనియును. వసుధయు కౌరవకథకే జను కట్టుకు పోల, యుద్ధసంసిద్ధియునగు; మన కౌరవటం బావమూ రా జనికిక గతి యైన పలుకు లాండెను గలుగక. అని మాటబోధ సేసి మున్న పాండవులు కౌరవులచే బడ్డ బన్నములు వాకొని 'పాపాత్మకులగు హింస కలం బాముల పెట్టట్ల నిర్విచారంబుగా వధియించుట కర్తవ్యంబు'. నే పలికిన మాటలు దుర్యోధనుండయ్య కొనక తెలంగు మాలిన మాట లాడుటయుం దండ్రి యతని వారింప నేరమికిం దోడు ఉపేక్షకుండగుటయుం జూచి, మీతోల్లింటి పొట్టనుం దలంచి, రాల్లవారును వారిన గర్వింతు; రింతియు కాక మనకు గొండేమి వలయు, నా యొసినంతయుం బెక్క భంగుల సంధియ కావింపం జూచెద; నవ్విధంబు సిద్ధించిన మేలంగాదె! యట్లు గాక తక్కిన, నత్యోచిత యుత్సాహంబు చంతంబునను, నందుం జేయంగ అవారి వర్తనంబులం గొలందులు పెంపొంగి, నీవ విజయంబగు విధంబునం జనుదెంచెద. నేను కయ్యంపు కవనంబు లెన్నిటనిం గంటి నీకుతోత్సాహిం గాంగజలదు. చతురంగ బలంబుల నాయుతంబు గావించుచు, దారలంబుకి కోపప్రోకోనుచు, జాలస్యంబు లేక సమరంబునకు సన్నాహంబు సేయుచుండ వలయు'నని భవిష్యత్తు నంతను యుధిష్ఠిరునుండటం బెట్టి యుద్ధానికి పురిగొల్పతాడు.

భీముడు కృష్ణునితో 'ఎవ్విధమున నైనను వనబోదం! సంధి సేయ వలయుం దగ; నేమునువారును గలయుట భూజనులకు నెల్లను హితంబు సౌఖ్యకరంబని శాంతవచనాలు పల్కితే పూరుకోలేక 'ఎన్నడుక వినని భీముపాలం గదు వింతలు వింటిమి; మాటలగ్గి చల్లగనుటు, ధూరి ధూధరము లాఘవమొందుటగాదె! యివ్విధంబున నితం డిప్పుడు మార్దవము బొందుట; యింకేటికి చెప్ప నేటికిక' అని అగక 'యుద్ధమువిూది కోర్కె యడ మనకో గ్రవిరోధుల నల్కం జేయు దర్పోద్ధతియును. సుయోధనుని యున్నతి సైపని యేపు-రాజ్యసంసిద్ధి నిజాగ్ర జన్మునకుం జేయు తలంపును గల్గు నీవసంబద్ధమైన వాక్యములు పల్కుట యొప్పునె కేశవాంతకా!' యని యంత నిలువక 'కాల పెట్టి జరయా రొన్నడు నెలంగని నీయట్టి వాని కెక్కరోకోయా పిరికితన మింత సులవడం గరపిన వా రనుచు కొం గలకల నవ్వ యుద్ధోన్ముఖునిం జేస్తాడు.

ఒక యంత్రాన్ని పని చేయించే ముందు దాని భాగాలన్నింటిని శ్రద్ధగా పరీక్షించి చూడవలె! నట్లే యుద్ధానికి ముఖ్యులైన భీమార్జునుల స్థితిగతులు పరిశీలించడం ధర్మమేగదా!

అర్జునుడు తన యభిమతాన్ని నివేదిస్తూ 'అలనాడు నాడు గౌరవ ధార్తరాష్ట్రులు గడంగి మమ్ముం బెట్టిన పాటులు మాంద్యమునం జవుట బెట్టిన విత్తుల చంద పెంపొంది యంకురింపక చెడిపోయె నంబుజాక్ష' చల్లబడితే చూడలేక 'పెంపున లావునం గృషిక చేయు విధంబుల నేలాగైన దోర కొను ఫలంబు - దతితోం జగు నగ్గము లేకయున్న; నెప్పరుకున లెస్స పెనవను దొరుసమాల్ ఫలియించు నెల్ల నాదరణమునం బ్రసన్నముగు దైవముం జేసి చూచె ఫల్గుణా!' యని విజయ సూచకాన్ని సూచిస్తాడు. ఇక్కడ మరో విశేష మేమిటంటే; అర్జునుడలంకార యుతంగా పల్కితే, కొండూడా తప్పి కారమే సమాధానమిస్తాడు. ఉత్తర గోగ్రహణము నాటి 'వచ్చిన వాడు ఫల్గునుండు దత్యము గెల్లు మనగ రావాడిగాగల భీష్మునివచనాలు జ్ఞప్తికి దెప్పించి క్రియాశీలునిగా చేస్తాడు. ఇంక నకులు సహదేవుని 'మా మనము అరణ్యవాసమున మత్స్య మహీపతి పాలనున్న యద్దినములు భంగిగా'వని ఒకరంటే; 'ఉచితమైనది కయ్యము; వంక మాటలే నేర'ని మరొకరు.

అంతలో ద్రౌపది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మున విడ్చి, పెంపొందకల్ దా తల చేకొనుచు, యతిశోకమున బొట్ట మహోగ్రంగా నావిలవిల్లు తేలగ, మనంబునం బొంగు విషాద శోకములో గావగ లేక బాష్పములు గ్రమ్మగ దిగ్గన లేచి యార్తయై తనయుల కౌరవసభ పడిన యవమానములను పెంచ పెట్టి 'నాకు వృకోదరుండు నివ్వచ్చుడు దోడుగాక, జనకుండయ్యేడు ధర్మసుతుండు వంచు, నీ మెచ్చుగ శత్రు సంధియును నేరని చేసెదగాక - ఆచొకండచ్చు పడంగ నేర్చునె? దురాత్ములు గౌరవ లంర్పి యిత్తురే? తడవు లేదిది నిజం'బని యూరడింప వారు ను తమ నిజనిశ్చయంబుల కరిగిరి.

మహాశ్చర్యకరుణోదయమునం గృష్ణుండు కరిపురికిం బ్రయాణోన్ముఖుండై సాత్యకిని రావించి 'దుర్యోధనుండు దుష్టాత్ముడుం డతని మన్నించు మానసులనుం గుటిల బుద్ధులు గావునం జక్రగదాద్యాయుధంబులు రథంబునం బెట్టింపవలయు'నని హెచ్చరించి; దారుకుండు మణిగణ ప్రభా పటల జటిలంబగు నరదంబునన్ని శైబ్య సుగ్రీవ మేఘపుష్ప బలాహకంబు అను జరగు తురగంబుల బూని, గరుడధ్వజం బెత్తి తెచ్చిన నధిరోహించి, మార్గంలో నారదాది మహామునులం గని సంభావించి వారి వట కాహ్వానించి చనెను.

కృపాగమనం విన్న ధృతరాష్ట్రుండు సంతసించి, పెద్దల పుత్రుల రావించి తగువిధమున నగరాలంకరణ గావింపుడని యాజ్ఞాపిస్తాడు. కృష్ణుడు తోలుత

ధృతరాష్ట్రుడుండగానే [illegible] యుండగా [illegible] సభలో [illegible] 'విదుర [illegible]' అని [illegible] ... [illegible] ధర్మరాజు [illegible] పాండవులకు [illegible] ... [illegible] కృష్ణుడు [illegible] ... దుర్యోధనుడు [illegible] ... [illegible] సంధి [illegible] ... కర్ణుని [illegible] ... [illegible] కర్ణుడు [illegible] ... [illegible]

[illegible] శ్రీకృష్ణుడు ప్రవేశించి, [illegible]

[illegible] 'మహారాజా! [illegible]' అని [illegible] ... [illegible] ధృతరాష్ట్రుడు [illegible] ... [illegible] భీష్ముడు [illegible] ... [illegible] కౌరవు [illegible] ... అర్థం [illegible].

పాండవులు [illegible] ... [illegible] కౌరవులు [illegible] ... [illegible] దుర్యోధనా' [illegible] ... [illegible]

[illegible] ధృతరాష్ట్రుని, [illegible] ... [illegible] 'కౌరవ [illegible] ... దుర్యోధను [illegible] ... [illegible]

'[illegible] ... [illegible] ధర్మమార్గం [illegible] ... [illegible] కర్ణుని [illegible] ... దుర్యోధనుడు [illegible] ... [illegible] పాండ [illegible] ... [illegible]

చూచిన మహోదార! శ్రీకృష్ణుని పాదికలం
పారకపోవడంతో 'నే జనించిన దినంబు
ఇక నమో వాక్యవచ్చు నది పుణ్యదినంబు;
నాకు భండనంబు గావలయు'నని తానే
నిర్ణయించి కర్ణుని తిరస్కరించి 'అచ్యుతుండు
పాత్యకించిన రథం బెక్కించుకొని దారు
కుం జూచి 'కదకద,పోనిమ్ము పోని'మ్మని
పలికి, అలికాటోప కలితుండగుచు జనియె.

పాండవులతో శ్రీకృష్ణుడు, కౌరవ
సభం బుట్టిన చందమెల్ల వివరిస్తూ 'నేను
నాయోపినంతయు సామవాదంబులాడితి,
నారదాది మహామునులును సుయోధను
నకు బుద్ధులు చెప్పునట్లు చేసితి; నేను
చెప్పినను వింతటంబోకున్నం గినుక చెచ్చి
కొని బంధించియు భంగించియు ధిక్క
రించియు తృణీకరించియుం జూచితి;
గార్యంబు భగ్నంబగుట కొల్లక వెండియు
శాంతివచనంబులు పలికితి, వెండికక్కు
దుర్జనత నేయం జూచిన నమానుకుంబులగు
వానిం గొన్ని జెడమా యుంబున్ని శిక్ష
పోకలం బోయితి; ఎన్ని భంగుల సంధియ
గావలయునని పొరలంగ యుంతియుం
బోరితి; నిష్ఫా చాతుర్యం డెట్లుగుం జక్కం
బడక, తన చలంబుతోన చెట్టు వార
లయ్యెం గయ్యంబు వలచుంగాని యువ
ర్యంబును రాజ్యంబు పాలిచ్చువాడు
గాడు; కౌరవులయెడ దండంబు దక్క
నొండు పాయంబు లేదని నిష్కర్షగా
చెప్పి లే'కురువంశంబు ద్రుంచుటకుం బోర
జాలక నా మనంబు సుడివడియెడు. నే
కౌరవుల దోర కోవదుగదె సహ పీయూ
నాథ! పొందు సంపాదింప'నని వెక్కి
లాడితాడు. జంకేస్తాడు ధర్మజుడు.
శ్రీకృష్ణునికి నిజంగా తలతిరిగింది. నోట
మాట రాలేదు. ఇంకా చెప్తే మర్మ
పాటవ పాట దగ్గరకే వచ్చాడు. ఇక
లాభం లేదనుకొని వరుస మార్చి 'విదు
రుం డే కాంతంబున నాడిన మాటలును,
భీష్మ ద్రోణ శాస్త్రి కాదులు చెప్పిన

“అవధాని ‘రావూరి’ కంజలింతు”

—డా॥ రామడుగు వెంకటేశ్వరశర్మ, ఎమ్.ఏ., పిహెచ్.డి.,

పారమహితంబు జాతుడు, ప్ర
 సన్న హృదుప్రియ భవ్యధీర గం
భీర వచోవిలాసుడు, క
 విత్వ మహత్వ కటుత్వకీర్తి వి
స్తార యశస్వి, దీర్ఘతర
 ధ్యాన కళానుబద్ధగనుడే? "రా
వూరి" కలుండు, నేం దలతు
 సూర్తి కరదీప్తుడు 'వెంకటేశ్వరుడ్'॥

సీ॥ 'భీమకరాన నల్పిన వధూవాక 'వి
 ర్పతి' కవిప్రభాంశాలి తోచె
'శ్రీవాణి' వారితో 'దేవకర్పూర'తో
 సన్నకార్యుడుగ ప్రసన్నమయ్యె
'అమలాపురి' 'ప్రసాదు'అవధానసభలోన
 నురుతర ప్రజ్ఞ విస్ఫురణతోచె
సృష్టిలో మధురమ్ము శ్రీ కామన్నది 'సాటు'
 లో వారిచెల్మిలో కీవి జూరను
ఎన్నిగను తాన్ని స్మృతులోటుల్
 సన్న మునిరె
అరరె! 'రావూరి' విబుధుని మరణవార్త
వినిన వెంటనె నాయెడంద కలంచె
నమరజీవికి రావూరి కంజలింతు.

ధార్తరాష్ట్రుల వెసం బుట్టిన మహతోధం
బును, దాని కుంతిమాత పాండవేయు
లతోం జెప్పుమనిన మాటలను మించిరా
కొలువున ద్రౌపదిం జూచిన ఖన్నంబు!
భుజబలమూన జీవించుట నిజధర్మము, మెత్త
బడుట నింద్యము 'క్రమదాత్మజు గార్యం
బజాగు మతుము దగనంతరతో' నని చెప్పి
యుధిష్ఠిరుని యుద్ధోన్ముఖుని గావిస్తాడు.
ఐనా ధర్మరాజుకు మాత్రం అనుమానమే!
సంధి పొసగదని యిక్కడే తెంపు చేసిన
వాడు అక్కడేం కేగాడోఅని! ఎట్టకేలక
'నట్లగాక, యుధిం ధర్మజ్ఞాన ఘనుం డొ
మనకు నేం గడయుండాన; కౌరి నిశ్చ
యింప సంశయం బేటికి? సంధుకింపు
దుగ్రసమర విధ' మని యుధిష్ఠిరుండు
తమ్ములతో చెట్టకేలకు దిగక చెప్పి
యెడతెగాహితులు నడపి భీష్మతుల్యం
బు కోర్పు చాకధయం డెవ్వండోయ'
చెలియిద్ది మన 'ధృష్టద్యుమ్ను డద్దొడను.
ఇభిషేకం బొనరింపు మంటాడు. అతని
సూచన మేరకు సర్వసేనాధిపతిగా ధృష్ట
ద్యుమ్నుని అభిషేకించాలని గా
పాంచాలపతి, మత్స్యవిభుడు, సాత్యకి,
సహదేవుడు, చేకితానుడు, ధృష్టకేతుడు,
శిఖండులను కేర్వర అభిషేకిస్తారు. 'పరు
సైన్యము విస్తారంబరయంగ మన బలము
లెల్ల వతి కృథములు వరవాయి గొనక
నడపుము ధరణీశ్వర!' నీవ జయగమ
డైనము సితక' వి యమునాలు దివిజాలక
వకేయులు, ధృతరాష్ట్ర సుతులం గెల
చుట ప్రేగకి తోరణ నాకము గబలా
యుత్తమాగాద, గొమెత్తు దూరారసమున' కని
మరికొంత మాయ ధర్మజానికి ధైర్యాన్ని
కల్పించి నారాయణుండు నిజనివాస ము
నకుం జనియె.

"మాలకరి పుష్పములు గోయు
 మాడ్కిం దేవి
ఉత్వం దేనియం గొనియెను
 నొల్కి, సదుగ
గంధ కుండేర గానుపది
 కార్యఫలము"

—•••—



ఆశాస్యంబులు సంఘటించుచును బహూపాఖ్యాన శాఖోపశా
ఖాశోభా సముదంచితాభ్యుదయమై స్కాందాబ్ధి సంజాతమై
యీశానుగ్రహలబ్ధముక్తిఫలమై యెక్కాలమున్ శ్రోతకున్
కాశీఖండ మఖండవైభవమునన్ కల్పద్రుమప్రక్రియన్.



సమాలోచన 3,4,5,6,7,8,9,10 వార్షిక సంపుటముల వెల వరుసగా 20, 20,12,15,15,15,15,20 రు. లు ఎం. ఓ. చేసినవారికి ఖర్చులు మేమే భరించి రిజిస్టర్డు పోస్టులో పంపగలము. వి. పి. పద్ధతి లేదు.

— సంపాదకుడు.

అడ్రసు :—
సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి
రిటైర్డు తెలుగు లెక్చరరు, వి. టి. కె. కాలేజి,
6-4-24, ఇన్నీసుపేట (త్యాగరాజనగర్),
రాజమండ్రి-1.

Editor, Printer and Publisher B. Sitharama Sastry, Printed at B. V. & Co., Press, Innispeta, Tyagaraja Nagar, Rajahmundry-1.